రాజకీయాలకతీతంగా గ్రామాల్లో అభివృద్ధి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో దోసూరు ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మరమ్మతులకు గురైన వాటర్ ట్యాంక్‌ను పరిశీలించి, పరిస్థితిని అంచనా వేసి వెంటనే నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం-పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమి లక్ష్యం: హోంమంత్రి అనిత

విశాలాంధ్ర - యస్.రాయవరం: అభివృద్ధి, సంక్షేమం ఈ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం మండలంలోని గుడివాడ పంచాయతీ పరిధిలో లక్ష్మీపతి రాజుపేట కొత్త పోలవరం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందని ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణము పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముందుగా గ్రామంలోని మహిళలు మంత్రి అనితకు ఘన స్వాగతం పలికారు. లక్ష్మీపతి రాజుపేట గ్రామంలోని నూతనంగా నిర్మించిన మండల పరిషత్ పాఠశాల అదనపు తరగతి గది, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు.

ఎన్ఆర్‌జీఎస్ ఆధ్వర్యంలో ఫల సాయం ఇచ్చే మొక్కలు నాటారు. కొత్త పోలవరంలోని మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకటరాజు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ పి.అప్పారావు, ఎంపీడీవో సత్యనారాయణ స్థానిక సర్పంచ్ దూళి శ్రీనుబాబు, పాయకరావుపేట నియోజకవర్గ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ ఎంపీపీ వై వినోద్ రాజు, మాజీ జెడ్పిటిసి బొట్టా లక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు కురందాసు నూకరాజు, తుమ్మపాల నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, గుర్రం రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, బొట్టా వరహాలు, అల్లు నరసింహమూర్తి, పడమట సతీష్, ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు, నియోజవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్మారక ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

విశాలాంధ్ర - నర్సీపట్నం: అల్లూరి స్మారక ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా నర్సీపట్నంలో ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీ సర్వేనెంబర్ 9లో 46 సెంట్లు ప్రభుత్వ స్థలం ప్రస్తుతం కబ్జాకు గురైందని, ఇది చారిత్రక ఆధారాలు కలిగిన ప్రత్యేకమైన ప్రభుత్వ స్థలమన్నారు. ఇలాంటి ప్రభుత్వ స్థలాన్ని, అల్లూరి స్మారక ప్రదేశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో అల్లూరి వీరోచిత పోరాట పటిమను తెలియజేసే చారిత్రక ప్రదేశం

కావున తక్షణం ఈ ప్రదేశానికి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లు గురు బాబు, డిసిహెచ్ క్రాంతి, నాతవరం మండల కార్యదర్శి అంకంరెడ్డి చిన్నం నాయుడు సిపిఐ సీనియర్ నాయకులు చోడే శ్రీనివాసరావు, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో అల్లూరి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - నర్సీపట్నం: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నర్సీపట్నంలో క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు తొమ్మిది అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఏపీ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, మంత్రి కందుల దుర్గేష్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా అధికారులు, కూటమి నాయకులతో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహం పెట్టిన ప్రాంతాన్ని అల్లూరి సీతారామరాజు సెంటర్‌గా పేరు పెడుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, క్షత్రియ పరిషత్ అధ్యక్షులు గణపతిరాజు సూర్య బంగారాజు, కార్యదర్శి బుద్ధరాజు చక్రపాణిరాజు, ఉపాధ్యక్షులు రాజా సాగి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి డి.రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరిగా వాసవి మాత

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల మండలం కింతలి, గాదిరాయి రూరల్ వాసవి క్లబ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మాడుగుల మండలం జంపెన గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారిని పలు రకాల పండ్లు, కూరగాయలతో శాకంబరిగా అలంకరణ చేశారు. మాడుగులకు చెందిన వేద పండితులు జరుగుబిల్లి సుబ్బారావు, ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.

అల్లూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర - అనకాపల్లి: మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా జిల్లా సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనులకు అండగా స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారిని గడగడలాడించి రవి అస్తమించని వీరుడులా స్వతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి. పనేంద్ర కుమార్, వియ్యపు రాజు, కోరిబిల్లి శంకరరావు, వి.పోతురాజు, ఎం.సూరిబాబు, పప్పల ఈశ్వరరావు, జివి రావు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక హబ్‌గా అల్లూరి నడియాడిన ప్రాంతాలు

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - గొలుగొండ: అల్లూరి నడయాడిన ప్రదేశాలతోపాటు వివిధ ప్రాంతాలను పర్యాటక హబ్‌గా తయారు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే అల్లూరి 128 జయంతి వేడుకలు గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట అల్లూరి స్మృతి వనంలో రాష్ట్ర సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అల్లూరు పార్కు అభివృద్ధికి మంత్రులు నిధులు వెచ్చించాలని కోరారు. పార్కు అభివృద్ధికి తాను చేస్తున్న కృషిని దినపత్రికల్లో వార్తను చదివి విజయనగరం ఎంపీ అప్పలనాయుడు 10 లక్షలు నిధులు మంజూరు

చేశారని తెలిపారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని దానిలోని భాగంగానే ఈ ప్రాంతాలను పర్యాటక హబ్‌గా తయారు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ తాను పదవి చేపట్టిన తొలిసారిగా 10 లక్షల రూపాయలు అల్లూరి పార్క్ అభివృద్ధికి ఉపయోగించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ తన వంతుగా పార్కు అభివృద్ధికి తన నిధుల నుండి 30 లక్షలు ప్రకటించారు. మంత్రి అనిత మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాలతో తెల్లదొరలపై పోరాటం చేసి 25 సంవత్సరాల వయసులోనే ప్రాణాలు కోల్పోవడం మనందరికీ అల్లూరి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. స్పీకర్ అయ్యన్న కోరిక మేరకు ఐదు లక్షల నిధులు ప్రకటించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అల్లూరు జయంతి రోజున రియల్ హీరో అల్లూరి గంటన్న దొర సమాధులను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. ముందుగా అతిథులు అల్లూరి గంటం దొర సమాధులను పై పుష్పాలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ న్, జిల్లా ఎస్పీ తుహీన్ సింహ, జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్యే అశోక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల బస్టాండ్ ఆవరణలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మన్యం జ్యోతి సేవా సంఘం అధ్యక్షులు మండల సతీష్ ఆధ్వర్యంలో మోటార్ యూనియన్ సభ్యులతో కలిసి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన ప్రిన్సిపాల్

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజును బదిలీపై వచ్చిన వడ్డాది జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. అలాగే కళాశాలలో మౌలిక వసతులు, సదుపాయాలు గురించి చర్చించారు. వసతులు, ఇతర సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్‌కి తెలిపారు. విద్యకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లాలో మంచి పేరు తీసుకు రావాలన్నారు.

ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ 78వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వంగవీటి మోహన రంగ విగ్రహానికి కాపు నాయకులు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళు లర్పించారు. కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా కొమిరాల నాగార్జున ను నియమిస్తున్నట్లు కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తోట నగేష్, దగ్గుపల్లి సాయి బాబా, జగతా శ్రీను, మజ్జారి నారాయణరావు, యాళ్ళ సన్న బాబు, నారపురెడ్డి పద్మావతి, ధనిశెట్టి సత్య మహేష్, దనిశెట్టి తిరుమలేశ్వరరావు, మల్లపురెడ్డి రమాకుమారి, జీవివి సత్యనారాయణ, గొల్లపల్లి నాగు, గొంతిన అనిల్, సూర్య ప్రకాష్, వీసం మహేష్, జి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గుంటపల్లి గ్రామంలో వంగవీటి మోహన్ రంగా జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి, గెద్దం ఆకాష్ తదితరులు పూలమాలలు వేశారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

విశాలాంధ్ర- సబ్బవరం: విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మ శక్తిని పెంపొందించుకోవచ్చునని ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్థానిక ప్రతిభ విద్యాలయం లో శుక్రవారం విజ్ఞాన్ ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యార్థులతో ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ డిసీప్లే, పోస్టర్ ప్రజెన్టేషన్ ఎండ్ లైవ్ ప్రాజెక్ట్ ఎక్సీపో నిర్వహించారని గత సంవత్సరం నుండి విజ్ఞాన్ సంస్థ తమ పాఠశాలతో కొలాబ్రేట్ అయినదన్నారు. ఈ ఎక్సపోలో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్స్, 65 మంది విద్యార్థులు ఎంతో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో పాల్గొనగా 6 నుండి 10 వ తరగతుల విద్యార్థులు వాటిని జిజ్ఞాసతో తిలకించి, ప్రేరణ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్ తేజ, ప్రధానోపాధ్యాయురాలు కనకమహాలక్ష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూ ట్యూబ్ నిర్వాహకునిపై కేసు నమోదు

విశాలాంధ్ర - కే.కోటపాడు: రాజకీయ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ.. ముఖ్యంగా టీడీపీ ఉన్న ప్రధాన నాయకులను లక్ష్యంగా చేసుకుని వారి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ రకరకాల పోస్టులు పెడుతున్న యూ ట్యూబర్‌పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. కే.కోటపాడు సిఐ పైడపు నాయుడు అందించిన వివరాల ప్రకారం దేవరపల్లి మండలం వెంకటరాజు పురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆర్.ఎం.పి వైద్యుడిగా పనిచేస్తూ విశ్వాస్ టీవీ అనే పేరుతో యూట్యూబ్ నిర్వహిస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మాడు గుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దేవరపల్లి మాజీ ఎంపీపీలు కిలపర్తి భాస్కరరావు, పాత్రు నాయుడు కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు తదితర ముఖ్యమైన నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రకరకాల కథనాలు సృష్టిస్తూ పోస్టులు పెడుతున్నాడు. ఆధారాలు లేకుండా అవినీతిపరులు , లంచగొండులు, ప్రజలను పీడించుకు తినే రాబందులు అంటూ ఇలాంటివారిని నడిరోడ్డుపై కాల్చి పారేయాలి అంటూ విద్వేషపూరిత కథనాలతో తరచూ ప్రచారం చేస్తున్నాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవరపల్లి ఎస్సై మల్లేశ్వరరావు విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆషాడంలో అమ్మవారికి సారె సమర్పించాలి

విశాలాంధ్ర - యలమంచిలి: ఈ ఆషాడ మాసంలో ప్రతి గ్రామంలో గ్రామ దేవతకి ముత్తైదువులు అమ్మవారికి చీర, రవికా, పసుపు, కుంకుమ పలు రకాల పళ్ళు, స్వీట్లతో సారె సమర్పించాలని సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ రాజాన సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కాంప్లెక్స్ సమీపంలో గల సాయిబాబా గుడిలో ఏర్పాటుచేసిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ఆశాడ మాసంలో అమ్మవారి సారితో పాటు, బాలికలు ఉండే పాఠశాలలో గోరింటాకు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహ కన్వీనర్ నర్సింగరావు, చీపురుపల్లి అప్పలనాయుడు, మండల మహిళా కన్వీనర్ బనీకల సత్యవతి, సహ కన్వీనర్ గొర్ల వరలక్ష్మి, గ్రామ కన్వీనర్లు శివకోటి సతీష్, పోతురాజు నాయుడు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారకు చింతకాయల అమ్మోరియా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈ నెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను పాయకరావుపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి పోసపల్లి వెంకట్రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగులు చేసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు మాట్లాడుతూ పట్టణంలోని వై జంక్షన్ నుంచి చిత్రమందిర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు మండలాల్లోని ఎమ్మార్పీఎస్ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సలికే గోవిందరావు, గంపల సుబ్బారావు, ఆరుగుల రమేష్ , ఆరుగుల కొండబాబు, గంపల వీరబాబు, గంటేడ రమణ తదితరులు పాల్గొన్నారు.

చేతి బోరును ప్రారంభించిన రౌతు

విశాలాంధ్ర - పరవాడ: 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలోని పొలమాంబ గుడి ఆవరణలో జీవీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన చేతి బోరును ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన బ్యాగులు, బెల్టులు, యూనిఫారం కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. తదనంతరం ఆయన శివాలయం దగ్గర జరుగుతున్న సీసీ రోడ్ల పనులను రౌతు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులంటే చిన్న చూపా...!

గాలింపు చర్యలు చేపట్టాలి: సముద్రపు అలలు మధ్యలో ఆందోళన

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మత్స్యకారులు అంటే చిన్నచూపు తగదని సముద్రంలో గల్లంతైన యువకుడు ఎర్రయ్య కోసం గాలింపు చర్యలు చేపట్టాలని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఉమ్మిడి జగన్ , మత్స్యకారులతో కలిసి డిమాండ్ చేశారు. గల్లంతైన యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు, మత్స్యకారులు శుక్రవారం పూడిమడక సముద్రం అలల మధ్యలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజామున సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు చోడిపల్లి ఎర్రయ్య గల్లంతై నేటికీ మూడు రోజులైన ఆచూకీ దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గల్లంతయిన యువకుడు కోసం ఇప్పటి వరకు అధికారులు గాని , ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా అధికారులు గల్లంతైన యువకుడు ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఐఎన్‌టిఎస్ఓ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఐఎన్‌టిఎస్ఓ ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరచి బహుమతులను సాధించారు. ఈ పరీక్షలో 212 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు సీఐ జి.అప్పన్న చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఏజీఎం ఎం.వి. సురేష్, ఆర్ఐ గోపీనాథ్, ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ పట్నాయక్, వైస్ ప్రిన్సిపాల్ రమణ, లక్ష్మీకాంతం, మనీష్, కల్పన, ఝాన్సీ, విజయ్‌పాల్గొన్నారు.

జిల్లా తలసరి ఆదాయం రూ.2 లక్షలకు పరిమితం కావడం బాధాకరం

ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047-పి4 కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా జిల్లా దార్శనికత కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అనకాపల్లి లోకసభ సభ్యులు డాక్టర్ సీ ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, యలమంచిలి, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా జిల్లా ప్రణాళికాధికారి జి.రామారావు ప్రభుత్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి 4) పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్స్ తయారు చేసుకో వాలని సూచించారు. రాష్ట్ర ఆదాయం, కుటుంబ ఆదాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చించుకున్నామన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయం, సర్వీసు, ఇండస్ట్రీ రంగాల వారిగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారని ఆయన పేర్కొన్నారు. విశాఖ జిల్లా తలసరి ఆదాయ. రూ.4లక్షలుగా ఉంటే..అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడం బాధాకరమని, ఇంత వ్యత్యాసం ఉండటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనకాపల్లి జిల్లాలో 64,518 మంది బంగారు కుటుంబాలను గుర్తించగా, లక్ష మందికి పైగా కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా ప్రైవేట్ వ్యక్తుల ప్రోత్సాహం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో యలమంచిలి, మాడు గుల శాసన సభ్యులు బండారు సత్యనారా యణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు మల్లా సురేంద్ర బాబు, ప్రగాఢ నాగేశ్వరావు, పివిజి కుమార్, వీలా గోవిందా రావు, బత్తుల తాతయ్య, డి అర్జో వై. సత్యనారాయణ రావు, జిల్లా అదనపు ఎస్పీ అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామ రావు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి. సుదీర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాలని తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: శుక్రవారం మండలంలోని పిసిని కాడ పంచాయితీ పరిధిలో సంపద తయారీ కేంద్రాన్ని సీపీఐ మండల కార్యదర్శి వియ్యపు రాజు సందర్శించారు. జిల్లాలో ఉన్న చెత్త సంపద కేంద్రాలని తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని 70% శాతం నిరుప యోగంగా ఉన్నాయన్నారు. మందుబాబులు వీటిని అడ్డాగా మార్చుకుంటు న్నారని ఏ చెత్త సంపద కేంద్రానికి వెళ్లిన మందు బాటిల్లు దర్శనమిస్తున్నాయని వాపోయారు. పంచా యితీలకి చెత్త సంపద కేంద్రాల ద్వారా సంపద సృష్టించడంతోపాటు ఉపాధి కల్పన దొరుకుతుందని తద్వారా పంచాయితీలు అభివృద్ధి చెందడంతో పాటు రైతులకు ఉపయోగపడే సేంద్రియ ఎరువులను కూడా తయారవుతాయన్నారు. తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని జిల్లాలో ఉన్న చెత్త సంపద కేంద్రాలకు రక్షణ గోడలు నిర్మించడం తోపాటు సిబ్బందిని నియమించాలన్నారు.

ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తించడం హర్షనీయం

విశాలాంధ్ర - గొలుగొండ: అల్లూరి స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను సమన్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చీడిగుమ్మల, చోద్యం గ్రామాల్లో విప్లవ వీరుడు అల్లూరి 128వ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా రామనాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంపై పడి ప్రధానికాన్ని అణసవేసి దేశ సంపదను వంశం చేసి దోచుకునే వారని బ్రిటిష్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని మన్యం ప్రజలను చైతన్యపరిచి విప్లవానికి నాంది పలికిన మహనీయుడు అల్లూరి అని అన్నారు. అల్లూరి అతి చిన్న వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి చరిత్ర సృష్టించి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురు బాబు, జడ్పిటిసి గిరిబాబు, మండల సిపిఐ కార్యదర్శి జి.రాధాకృష్ణ, కే.అప్పలనాయుడు, సత్యనారాయణ, సత్తిబాబు, సత్యనారాయణ, శ్రీరామ్ మూర్తి, ప్రసాద్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 20 వేలు విరాళం

విశాలాంధ్ర -మునగపాక:మేజర్ పంచాయతీ మునగపాక బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తమవంతు విరాళాలు అందజేస్తున్నారు. అనకాపల్లి వాస్తవ్యులు అనకాపల్లి సూర్యనారాయణ,లక్ష్మి దంపతులు శుక్రవారం రూ. 20,000 విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ప్రకాశరావు మాస్టారు,వెలగా శ్రీనివాసరావు,జి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గుడివాడ గుర్రాజుపేట ,లింగరాజుపాలెం, ధర్మవరం గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడివాడలోని మన్యం వీరుడు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి అనంతరము కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ దూళి శ్రీనుబాబు ,ఉప సర్పంచ్ ,రామకృష్ణ రాజు ,మాజీ సర్పంచులు శ్రీపతి రాజు, మధు వర్మ ,వెంకట్రాజు ,క్షత్రియ సేవా సంఘం సీనియర్ సభ్యులు వి. అచ్యుతరామరాజు, చంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పరవాడ: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు కె. లోకనాథం పిలుపునిచ్చారు. లంకెలపాలెంలో సమ్మె ప్రచార జాతను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలకి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతన చట్టం ఇతర కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నిస్తోందన్నారు. దీన్ని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక, రైతు సంఘాలు ఈ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని, కావున ఈ సమ్మెను జయప్రదం చేయాలని లోకనాథం కోరారు. అసంఘటితరం కార్మిక సమగ్ర చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచార జాత పరవాడ, తానం, తాడి, ఫార్మాసిటీ, మీదగా సాగింది. ఈ కార్యక్రమంలో సిఐటీయు నేతలు శంకరరావు, గనిశెట్టి సత్యనారాయణ, కె.పోతునాయుడు, కె.వెంకట్రావు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితోపాటు సంక్షేమానికి పెద్ద పీట

విశాలాంధ్ర - అనకాపల్లి: దేశంలోనే అత్యధికంగా 4వేల రూపాయిలను సామాజిక భద్రత పింఛన్లుగా ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు.మండలంలోమాకవరం, మార్టూరు గ్రామాలలో సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ,మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వెంకట ససన్యాసి నాయుడు (బాబీ), సర్పంచ్ మోయ్యా భవాని నూకరాజులతో , నాయకులు,పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు,బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు. అర్హులైన పేద లబ్ధిదారులందరికి పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తాం,టీడీపీ శ్రేణులు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నామని పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు.ఏడాది పాలనలోనే 146సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని,కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారుస్తాం అని నియోజకవర్గ ప్రజల వినతులను తీసుకొని స్వయంగా అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలారపు త్రినాథ్,మాజీ ఎంపీటీసీ రాపెటి రాము, నక్కా చెల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

కూటమి సర్కార్ పాలన పట్ల ప్రజల్లో మంచి ఆదరణ

విశాలాంధ్ర-మునగపాక: కూటమి సర్కార్ పాలన పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉందని యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్,రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరావు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుల ఊబిలో కూరుకపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు నాయుడు వివిధ బహుళ జాతి కంపెనీలతో రాష్ట్రానికి పెట్టుబడును తీసుకువస్తున్నారని ప్రజలకు వివరించారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,టిడిపి అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మళ్ల వరహ నర్సింగరావు,మండల టీడీపీ అధ్యక్షులు పెంటకోట విజయ్,క్లస్టర్ ఇంచార్జిలు కాండ్రేగుల శంకర్,ఉల్లింగల గోవింద్,సబ్బి శ్రీనివాసరావు,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డేడ వెంకటరమణ,మాజీ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి రాము,మూలపేట టీడీపీ నాయకులు భీశెట్టి నాగేశ్వరరావు,బీలా లక్ష్మణరావు,మళ్ల శేషు,తెలుగుదేశం పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

2029 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఖాయం

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర- సబ్బవరం: రానున్న 2029 ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం ఖాయమని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జోస్యం పలికారు.మండలంలోని ఇరువాడ దరి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో పెందుర్తి ఇన్చార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పెందుర్తి నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ అధ్యక్షత న జరిగిన బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ అధినేత ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని తమ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పాలనలో ప్రజలలో మార్పు వచ్చిందని అన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ నెలకి 1500 పింఛన్ ఇస్తామని చెప్పి, ఇంతవరకు ఇవ్వకుండా పక్కన పెట్టారన్నారు. ఎస్ టి,ఎస్ సి,బి సి లకు 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తామని ఏడాది కావస్తున్నా ఇవ్వలేదని ఆరోపించారు.అలాగే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేసి ప్రజలకు మోసం చేశారని, ప్రజల తరఫున వైసీపీ పార్టీ సమస్యలు పరిష్కారానికి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు గండి రవికుమార్, పైలా శ్రీనివాసరావు, శరగడం చిన అప్పల నాయుడు, బైలపూడి భగవాన్ జయరాం,పైలా సన్యాసిరాజు, కోటాన రాము, ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు నవ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్రిబాబు, వద్దాది అప్పలరాజు, రాపేటి రాము, ఎడ్ల నాయుడు, బలిరెడ్డి కనకరాజు, నియోజవర్గ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాదిలో వినూత్న రీతిలో నిరసన తెలిపిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - బుచ్చయ్య పేట: మండలం లో వడ్డాదిలో శుక్రవారం భీమునిపట్నం నర్సీపట్నం రోడ్డు గోతులు మయం కావడంతో వడ్డాది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దొండ నారాయణమూర్తి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రోడ్డు పై ఉన్న గోతుల్లో చేరిన నీటిలో పశువులును కడిగి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డుపై వరి నాట్లు నాటారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొండ నారాయణమూర్తి మండల పార్టీ అధ్యక్షులు కే.అచ్చం నాయుడు.డిసిసిబి మాజీ డైరెక్టర్ కోవెల జనార్దన్ రావు ఎంపిటిసి కోరుకొండ రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు అవుతున్న గత ఎన్నికల్లో కూటమి నాయకులు ఎన్నికల సమయంలో వైయస్సార్ ప్రభుత్వం రోడ్డు వేయలేదని తాము అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లో కొత్త రోడ్డు నిర్మిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చి తీరా గెలిచిన తర్వాత కూటమి నాయకులు ఇచ్చిన హామీనీ గాలికి వదిలేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంప చిన్నబాబు వార్డు సభ్యులు గుమ్మడి ప్రసాద్. వెలుగుల అయ్యన్న దొర పాఠశాల కమిటీ చైర్మన్ లు వంగలి అప్పారావు. తురాయి మనోహర్. పార్టీ సీనియర్ నాయకులు .బేతి వరలక్ష్మి. చింత శంకర్రావు. సుంకర్ నాగేష్. అధత్రావు రమేష్ అధత్రావు. తమన్న దొర సయ్యపురెడ్డి కొండబాబు. నాలం రాము. ఆది హరి. కోవెల వినయ్. దొండా లక్ష్మణ్. తిప్పల నాగేష్. కచ్చర్ల మాలి బాబు. తదితరులు పాల్గొన్నారు.

పెదనాయుడుపాలెంలో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని సబ్బవరం మీద పంచాయతీ పెదనాయుడుపాలెం గ్రామంలో సుపరి పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కోటాన అప్పారావు,కోరాడ శ్రీనివాసరావు, రెడ్డి దేముడు, పోతల కనకరాజు, సబ్బవరపు నాగేంద్ర కుమార్, పోతల అప్పలనాయుడు, లెక్కల అప్పలనాయుడు, గండి దేవుడు బాబు, పల్లా తాతారావు, సబ్బవరపు సత్యనారాయణ, గొర్లి సత్యనారాయణ, సబ్బవరపు సత్యనారాయణ పెదబాబు, పోతల వెంకటరమణ, రెడ్డి వెంకటేష్, కిల్లి గోవిందు, రెడ్డి రాజు, సబ్బవరపు చిన్న రమణ, బోకం దేవుడు బాబు, బొందల శివ, సమ్మింగి దేముడు, గొంప అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గొన్న రమాదేవిని పరామర్శించిన డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - పరవాడ: ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవిని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఏ కార్యక్రమం ప్రారంభించిన చురుకుగా పాల్గొనే గొన్న రమాదేవి ఈ రకంగా గాయపడడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు చోడిపల్లి ముసలయ్య, గొల్లవిల్లి అప్పలరాజు, ఇల్లపు శ్రీను, గుమ్మాల శ్రీను, గొన్న బొర్రయ్య నాయుడు, గల్లా శ్రీను, గొన్న రమేష్, కిరణ్, శివ, నాగు, సేనాపతి రమణ, గొన్న శ్రీనివాసరావు, గొన్న నూకరాజు, సిరవనశెట్టి లక్ష్మీ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చోడవరం : కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్తంగా జయప్రదం చేయవలసిందిగా ఎం.డి.ఎం రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి కోరారు. ఈ మేరకు కొత్తూరు మెయిన్ యూపీ స్కూల్లో సమ్మె పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు, సానిటేషన్ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని తెలియజేశారు. తక్షణమే నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రాజమ్మ, చిన్న తల్లి, అప్పియమ్మ, సుభద్ర, అధిక సంఖ్యలో ఎం.డి.ఎం, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు..

9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మునగపాక: ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్.బ్రహ్మాజీ పిలుపునిచ్చారు.ఈ మేరకు మండల కేంద్రం మునగపాకలో శుక్రవారం సిఐటి నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చింది అన్నారు.లేబర్ కోడ్ లుఅమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు,వర్తించని కార్మికులు బానిసత్వం లోకి నెట్టబడతారని ఆరోపించారు.మోడీ ప్రభుత్వం విద్యుత్తు,రవాణా, బ్యాంకు,ఇన్సూరెన్స్,స్టీలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు సంస్థలకు కట్ట కట్టబెడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టెక్కలి జగ్గారావు, ఆటో, వీఆర్ఏ సంఘ నాయకులు రంగాల పైడికొండ, కాకి రాంబాబు, ప్రసాదు, శ్రీను, చిన్న, ఈశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి సన్నిధిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

విశాలాంధ్ర - అనకాపల్లి: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆయనకు తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా

ఆలయ మర్యాదలు పూర్ణకుంభంతో పాలకవర్గ సభ్యులు దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. జిల్లా సహాయ కమిషనర్, ఆలయ ఈవో కేఎల్ సుధారాణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ గజమాలతో మాధవ దంపతులను సత్కరించారు. ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి అనకాపల్లి నూకాలమ్మతల్లి అమ్మవారు దర్శనానికి వచ్చిన పివిఎస్ మాధవ్ కు అచ్యుతాపురం మండల బిజెపి నాయకులు శుక్రవారం ఘనస్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు , బిజెపి నాయకులు కొరుపోలు చిన్నారావు , గొంతిన భక్త సాయిరాం , మండలపార్టీ అధ్యక్షులు కూండ్రపు నాయుడుబాబు , నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

ఉద్యమ జ్యోతిని రగిలించిన విప్లవకారుడు అల్లూరి

విశాలాంధ్ర-మునగపాక:స్వతంత్ర సంగ్రామంలో ఉద్యమ జ్యోతిని రగిలించిన విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని యలమంచిలి నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు.మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా ప్రగడ నాగేశ్వరరావు హాజరై అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశంలో బ్రిటీష్ వారు అక్రమంగా చొరబడి దేశాన్ని దోచుకుంటున్న తరుణంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారిని గడ గడలాడించి స్వాతంత్ర్యం సాధన కోసం నాంది పలికారని కొనియాడారు.స్వాతంత్ర్య సాధనలోనే చిన్న వయస్సులోనే అసువులు బాసారని అన్నారు.అలాంటి స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి స్ఫూర్తితో నేటి యువత ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డోక్క నాగభూషణం,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,గ్రామ సర్పంచ్ భీమిశెట్టి మంగళలక్ష్మి కృష్ణారావు,మండల టీడీపీ అధ్యక్షులు పెంటకోట విజయ్,బొడ్డేడ వెంకటరమణ,కర్రీ ఆదిబాబు,కర్రి భద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి రంగా జయంతి

విశాలాంధ్ర -యస్ .రాయవరం : మండలంలో పలు గ్రామాల్లోని కాపు ఉద్యమనేత వంగవీటి మోహన్ రంగ జయంతి ఘనంగా నిర్వహించారు .ఎస్ రాయవరం గ్రామంలోని వంగవీటి రంగా విగ్రహానికి ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో లింగంపల్లి జ్యోతి కుమార్ ,వీసం సాయి ,టేటకాయల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయిన ప్రైవేటు పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని స్థానిక సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 14 మంది విద్యార్థులు చేరినట్లు స్థానిక ఎం ఈ ఓ-2, ఎం జె రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరడంపై సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమంపై విద్యార్థులు ఆకర్షితులై ప్రభుత్వ పాఠశాలలో చేరడంపై పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రావులమ్మ పాలెం జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజన పథకం కాంట్రాక్టర్ ను అభినందించారు. 10వ తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఆయా తరగతి ఉపాధ్యాయులు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం భారతి, ఉపాధ్యాయులు సత్య నాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామ రాజు జయంతి

విశాలాంధ్ర - చోడవరం : అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా మండలంలోని గోవాడ గ్రామంలో చక్కర కర్మాగా మేనేజింగ్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరావు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లూరి పేరు మీదగా పేదలకు బట్టలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఏడువాక సత్యారావు, గ్రామ ప్రజలు నివాళులర్పించారు.

ఎమ్మెల్యేను తగ్గించుకుంటే మాకే అవమానం

- మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శంకర్రావు
- ఆ సంస్కృతి మాకు లేదన్న శంకర్రావు
- అగ్నిమాపక భవనం భూమి పూజ వాయిదా పడడానికి టెక్నికల్ తప్పిదమే కారణం
- సరి చేసుకుని మళ్లీ తేదీని ప్రకటిస్తారు..

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - పూసపాటిరేగ: నెలిమర్ల నియోజకవర్గంలోని పూసపాటిరేగ మండలం కొప్పర్ల గ్రామంలో అగ్నిమాపక భవనం భూమి పూజ వాయిదా పడటం అందరికీ తెలిసిన విషయమే అయితే ఈ భూమి పూజ వాయిదా పడడానికి తెలుగుదేశం నాయకులు కారణమని కేవలం జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అధికారంలో ఉండగా భూమి పూజ జరగడం వల్ల ఆమెకు పేరు వచ్చేస్తుందని తెలుగుదేశం నాయకులు ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు అనడం నిజం కాదని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు శంకర్రావు అన్నారు. మండలంలో పూసపాటి పాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విశాలాంధ్రతో కొన్ని విషయాలు ప్రస్తావించారు. నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ని తక్కువ చేస్తే మమ్మల్ని మేమే తక్కువ చేసుకున్నట్టు అవుతుందని అటువంటి సంస్కృతి మా పెద్దలు మాకు నేర్పలేదని ఆయన ఉద్ఘాటించారు. అగ్నిమాపక భవనం భూమి పూజ వాయిదా పడడానికి టెక్నికల్ తప్పిదమే కారణమని ఆయన తెలిపారు. ఇందులో స్థానిక ఎమ్మెల్యే తప్పిదం కానీ తెలుగుదేశం నాయకులు తప్పిదం కాని లేదని పూర్తిగా అగ్నిమాపక విభాగం లో జరిగిన తప్పిదమని నిర్మించాల్సిన భూమి పూసపాటిరేగ మండలం కొప్పర్ల గ్రామంలో సర్వేనెంబర్ 61లో భాగంగా ఉంది. కానీ 2018 కి ముందు డెంకాడ

మండలానికి చెందిన కొన్ని ప్రదేశాలను ఈ అగ్నిమాపక విభాగం పరిశీలించడం జరిగిందని అక్కడ అనువుగా లేకపోవడంతో పూసపాటిరేగ కొప్పెర్ల గ్రామంలో ఉన్న స్థలాన్ని ఖరారు చేశారని. టెక్నికల్ తప్పిదం వల్ల అందరికీ నాతవలస గ్రామం, డెంకాడ మండలం అని సమాచారం పంపడంతో సమస్య మొదలయ్యి దీనితోపాటు వాతావరణం అనుకూలంగా లేక వాయిదా వేసారే తప్ప మరే ఇతర కారణాలు లేవని ఆయన తెలిపారు. ఈ తప్పిదాలను సరిచేసుకొని మరికొన్ని రోజుల్లో అగ్నిమాపక శాఖ వారు ఒక మంచి ముహూర్తం నిర్ణయించి అందరికీ తెలియపరచడం జరుగుతుందని ఆయన ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహంతి శంకర్రావు తో పాటు, మాజీ జడ్పీటీసి ఆకిరి ప్రసాదు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రౌతు సోమ నాయుడు, టిడిపి నాయకులు మహంతి కిషోర్, మాజీ సర్పంచ్ రాజబాబు, టిడిపి నాయకులు వాళ్ల కృష్ణ రౌతు రామారావు పాల్గొన్నారు.